మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

ఆదివారం 9 జూన్ 2024 పేజీలు 8



# వన్నె తగ్గని కాంగ్రెస్

- కమల వికాసం
- కారు కకావికలం
- స్థానికతకు దక్కని ఊతం
- ఊసేలేని ఉపకులం
- ఎమ్మెల్యేలున్నా ఎదురుగాలే
- గద్వాలలో నిన్న నేడు ఓట్ల బదలాయింపు ?

**నా**గర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో సర్వేలు, రాజకీయ విశ్లేషకుల ఊహలకు అందకుండా ఫలితాలు వచ్చాయా? ఈ ఎన్నికల్లో ప్రధాన ప్రచారాస్త్రాలుగా బిజెపి బిఆర్ఎస్‌లు వాడుకున్న స్థానిక స్థానికేతర, ఎస్సీలలో మాదిగ మాల ఉపకులాల నినాదాలను ఓటర్లు పట్టించుకోలేదా? పార్టీలు, పార్టీల భవిష్యత్‌లు, నేతలు నేతల పోకడలు ఓటింగ్‌పై ప్రభావం చూపాయా అంటే అవుననే చెపుతున్నాయి ఫలితాలు. గత అసెంబ్లీ ఎన్నికలతో పోల్చుకుంటే పార్టీల తల రాతలు తారు మారయినట్లు స్పష్టం చేస్తున్నాయి. అందరూ ఊహించినట్లుగానే బిజెపి పుంజుకోవడం బిఆర్ఎస్ పతనావస్థకు చేరుకోవడం జరిగింది. గెలిచే అవకాశాలున్నప్పటికి అదికారంలోకి వచ్చిన కొద్దినెలల్లో కాంగ్రెస్ పార్టీపై వివిధ వర్గాల్లో వ్యతిరేకత వచ్చిందని దీని వల్ల మెజారిటీ తగ్గే అవకాశాలుంటాయన్న అంచనాలను కూడా తారు మారు చేస్తూ అసెంబ్లీ ఎన్నికలస్థాయికి తగ్గకుండా కాంగ్రెస్ అనూహ్యంగా భారీ మెజారిటీ సాదించడం కూడా పలువుర్ని ఒకింత ఆశ్చర్య పరిచింది. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో కాంగ్రెస్ పార్టీ ఆరు స్థానాల్లో ప్రథమ స్థానంలో ఉండగా బిజెపి గద్వాల సెగ్మెంట్‌లో ప్రథమ స్తానంలో నిలిచింది. ఇక రెండవ స్థానానికి బిఆర్ఎస్ బిజెపిలు పోటీ పడగా మూడు స్తానాల్లో బిఆర్ఎస్ మరోమూడు స్థానాల్లో బిజెపిలు నిలిచాయి.

**– నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్**

**ఆరెండు నియోజకవర్గాల్లోనూ..** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో గద్వాల జిల్లా పరిధిలోని అలంపూర్ గద్వాల నియోజక వర్గాల్లో మాత్రమే బిఆర్ఎస్ విజయం సాదించింది. గద్వాలలో బిఆర్ఎస్ బిజెపిల మధ్య ఓట్ల బదలాయింపు జరిగిందని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అందుకు రుణంతీర్చుకునే కార్యక్రమం కూడా జరిగిందంటున్నారు. ఈ విషయంలో ఒకసారి పరిశీలిస్తే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందిన బిఆర్ఎస్ ఏడువేలకు పైచిలుకు ఓట్ల మెజారిటీసాదించింది. కాంగ్రెస్ రెండ వస్థానం బిజెపి మూడవ స్థానంలో అతి తక్కువ ఓట్లతో నిలిచింది. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ బిజెపి స్థానాలు ఒక్కసారిగా తారుమారయ్యాయి. ఎక్కడాలేని విదంగా ఇక్కడ బిజెపికి భారీగా ఓట్లు వచ్చి ప్రథమ స్థానంలోకి చేరుకోగా బిఆర్ఎస్ మూడవస్థానానికి పడిపోయింది. ఇక అలంపూర్ సెగ్మెంట్‌లో సెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ భారీ మెజారిటీ అంటే 30వేలకు పైగా మెజారిటీతో విజయం సాదించగా ఈసారి స్వల్ప తేడాతో కాంగ్రెస్ ప్రథమ స్థానంలో బిజెపి ద్వితీయ బిఆర్ఎస్ తృతీయ స్థానానికే పరిమిత మైంది. తను నడిగ్డ బిడ్డనంటూ బిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ చెప్పిన మాటలు ఓటర్లను పెద్దగా ప్రభావితం చేయలేదన్నదికూడా స్పష్టమయింది. వనపర్తి సెగ్మెంట్‌లో గత అసెంబ్లీ ఎన్నికల్లో భారీ విజయం సాదించిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికలకు వచ్చేసరికి ప్రథమస్థానంలో ఉన్నప్పటికి మెజిరీటీ భారీగా కోల్పో యింది. ఇక్కడ మూడవస్తానంలో ఉన్న బిజెపి ఒక్కసారిగా రెండస్థానాని ఎదగగా రెండ స్థానంలో ఉన్న బిఆర్ఎస్ మూడవ స్థానానికి దిగజారింది.

**కాంగ్రెస్ పార్టీ ఓట్లకు ఇక్కడ భారీగా గండిపడింది.**

నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలోని కల్వకుర్తి సెగ్మెంట్‌లో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచినప్పటికి బిజెపి ద్వితీయ స్తానంలో బిఆర్ఎస్ తృతీయ స్థానంలో ఉంది. పార్లమెంట్ విషయానికి వస్తే కాంగ్రెస్‌పార్టీ తన పట్టు నిలిపు కున్నప్పటికి స్వల్ప తేడాతో బిఆర్ఎస్ రెండవస్థానంలో బిజెపి మూడవ స్థానానికి పడిపోయింది. ఇక్కడ బిజెపి బిఆర్ఎస్‌లు నువ్వానేనా అన్నట్లు పోటీ పడ్డాయి. కేవలం 716ఓట్లు మాత్రమే బిజెపికన్నా బిఆర్ఎస్ ఎక్కువ తెచ్చుకోగల్గింది. అచ్చంపేట నియోజకవర్గం లో అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఇక్కడ అతితక్కువ

2లో

# సీజనల్ వ్యాధులపై అవగాహన సమావేశం



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** పాత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య సిబ్బంది కె మధుసూదన్ రెడ్డి, రామకృష్ణుడు, వరలక్ష్మి , శివన్న గద్వాల అర్బన్ ఆరోగ్యశాఖ వైద్య సిబ్బందికి సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ప్రతి ఆశ ప్రతి శుక్రవారం డ్రైడే ప్రోగ్రాము రోజు ప్రతి ఇల్లు సర్వే చేసి అనుమానిత మలేరియా, డెంగ్యూ చికున్ గునియా, వైరల్ ఫీవర్, మొదలగు వ్యాధులను గుర్తించి జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేయాలని సూచించారు. ప్రతి ఆశ డ్రైడే రోజు 100 ఇండ్లు సర్వే చేసి, సర్వే అనంతరం రిపోర్టును జిల్లా అధికారులకు పంపించాలని తెలిపారు అదేవిధంగా, తమ పరిధిలోని ప్రజలకు సీజనల్ వ్యాధులు గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. ఇంటి పరిసరాల్లో నీరు నిలవకుండా ఉండేటట్లు చూసుకునే విధంగా కాలనీవాసులకు అవగాహన కలిగించాలని, అదేవిధంగా నీరు నిలిచిన ప్రాంతంలో, కుంటల్లో ఆయిల్ బాల్స్ వేయాలని తెలిపారు. వారానికి ఒకసారి నీటి నిల్వపాత్రలను, డ్రమ్ములలో, తొట్టిలలో, సిమెంట్ ట్యాంకులలో, ప్లాస్టిక్ కంటైనర్‌లో, ప్లాస్టిక్ బిందెలలో ,నీటిని పూర్తిగా తీసి, పారబోసి శుభ్రం చేయాలి ,పాకరా పట్టకుండా ఉండేటట్లు చూడాలని ప్రజలకు అవగాహన కలిగించాలి. ఇంటి కిటికీలకు వెంటిలేటర్ పై, సన్నని జాలీలను బిగించి, దోమలు రాకుండా చూడాలని, చీకటి పడగానే ఇంట్లోకి దోమలు రాకుండా తలుపులు, కిటికీలు మూసుకోవాలని ప్రజలకు అవగాహన కలిగించాలి. కచ్చితంగా ప్రజలందరూ దోమతెరలు వాడేటట్లు అవగాహన కలిగించాలని అదేవిధంగా ఇంటి

మిగతా 2లో




# జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం బాగంగా 5021 కేసులను పరిష్కరించిన జిల్లా కోర్టు






**నారాయణ పేట టౌన్ మేజర్ న్యూస్:** రాజీమార్గమే రాజ మార్గమని, రాజిమార్గంతో ఎలాంటి కేసులైనా పరిష్కరించుకోవచ్చని నారాయణపేట ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కం చైర్మన్ డిఎల్ఎస్ఎ మహమ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. శనివారం కోర్టు ఆవరణలో జరిగిన లోక్ అదాలత్ కార్యక్రమంలో డిఎల్ఎస్ఎ కార్యదర్శి కం సీనియర్ సివిల్ జడ్జి జి. శ్రీనివాస్ , జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జకియా సుల్తానా, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్ కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్, ఇతర న్యాయ వాదులు కలిసి లోక్ అదాలత్ కు వచ్చిన వివిధ రకాల కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ... ప్రజలకు సేవ చేయడం మన కర్తవ్యం అన్నారు. ప్రజలు తమకు అండగా నిలిచి సహకరించాలని కోరారు. కాగా శనివారం నాటి లోక్ అదాలత్ లో నారాయణపేట జిల్లా కోర్టు పరిధిలో 5021 కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించారు. జిల్లాలో 12 పోలీస్ స్టేషన్లతో పాటు రెండు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల కోర్టు, నారాయణపేట పరిధిలో ఉన్న కేసులకు న్యాయవాదులు సహకరించి పరిష్కారానికి కృషి చేశారు. కాగా మొత్తం కేసుల పరిష్కారానికి గాను 12, 15790 రూ, ఆదాయం ప్రభుత్వానికి సమకూరిందని కోర్టు సిబ్బంది తెలిపారు.

మిగతా 2లో

## సీజనల్ వ్యాధులపై అవగాహన సమావేశం

(మొదటిపేజీ తరువాయి)

పరిసరాలలో కాలువలలో చెత్తను వేయరాదని దీనివల్ల నీటి నిల్వలు పెరిగి దోమలు పెరుగుతాయని దీని వలన , మలేరియా డెంగు ,విష జ్వరాలు వచ్చే అవకాశం ఉందని ప్రజలకు అవగాహన కలిగించాలని తెలిపారు. వాడి పడవేసిన ప్లాస్టిక్ గ్లాసులు కొబ్బరి బోండాలు చిన్న చిన్న కుండలు మరియు రోలు లాంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని తెలిపారు. ఇంటి పై కప్పు లపై ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులు, మరియు సంపులు ,నీటి కూలర్స్ లలో నీరు నిల్వ ఉండకుండా, వారానికి ఒకసారి శుభ్రపరచుకోవాలని ప్రజలకు అవగాహన కలిగించాలని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమానికి అర్బన్ ఆరోగ్య శాఖ సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, కమ్యూనిటీ సూపర్వైజర్లు ఆశాలు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం బాగంగా 5021 కేసులను పరిష్కరించిన జిల్లా కోర్టు

(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి జి. శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇరువురు అవగాహనతో కేసులను రాజీ చేసుకుని సంతోషంగా ఉండాలని సూచించారు. జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్ మాట్లాడుతూ..లోక్ అదాలత్ మంచి అవకాశమని లోక్ అదాలత్ లో ఇద్దరూ గెలుస్తారని తెలిపారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి రెండు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందన్నారు. చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ కే. లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ ఆర్థిక స్తోమత లేని వారి కేసులను ఉచితంగా వాదించడానికి న్యాయవాదులను నియమిస్తుందని, అలాగే లోక్ అదాలత్ కేసుల సమస్యల కోసం 15100 టోల్ ఫ్రీ నంబర్‌ను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇతర న్యాయవాదులు కక్షిదారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితులకు సెల్ ఫోన్లు అప్పగిస్తున్న సీఐ విష్ణువర్ధన్ రెడ్డి



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన సురేష్, మల్లేశ్ తో పాటు ఆమన్గల్ మండలంలోని శెట్టిపల్లి గ్రామానికి చెందిన రమేష్ లు గత ఏప్రిల్ లో జరిగిన మండలంలోని సిర్సనగండ్ల సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో తమ సెల్ఫోన్లను పోగొట్టుకున్నారు. దీంతో బాధితులు చారకొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. సైబర్ వారియర్ ఆంజనేయులు వారి సెల్ఫోన్ నెంబర్లను ట్రస్ చేసి ఫోన్లను రికవరి చేశారు. రికవరి చేసిన ఫోన్లను శనివారం వెల్దండ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో బాధితులకు ఫోన్లను అప్పగించారు. ఈసందర్భంగా సెల్ ఫోన్లను రికవరి చేసిన సైబర్ వారియర్ ఆంజనేయులును సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్లు అభినందించారు.

## బుద్ధారం గండి దేవాలయంలో పూజలు





**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం బుద్ధారం గండి ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం నాడు సత్యనారాయణ స్వామి వ్రతము 101 సార్లు హనుమాన్ పారాయణం అన్నదానం కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ నగేష్ అనసూయమ్మ బృందం భక్తులు పాల్గొన్నారు.

# గోవులను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు

- బక్రీద్‌కు పశువుల అక్రమ రవాణా అడ్డుకొనుటకు చెక్పోస్ట్ లు ఏర్పాట్లు
- పశువులను అక్రమంగా రవాణా చేస్తున్నట్లైతే కంట్రోల్ రూం 8712670399 కు సమాచారం అందించాలే - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్





**నారాయణపేట, మేజర్ న్యూస్:** జిల్లా పరిధిలో ఎవరైనా గోవులను అక్రమంగా రవాణా చేసిన, వధించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ అన్నారు. ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శనివారం ఉదయం జిల్లా పోలీస్ అధికారులతో, పశు వైద్య అధికారులతో, విహెచ్ పి నాయకులు, పశువుల వదశాల కటికె వారితో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. బక్రీద్ పండుగ సందర్భంగా గోవుల అక్రమ రవాణాను అడ్డుకొనుటకు గురించి, అందులో ఉపయోగించే చట్టాలు, చెక్ పోస్ట్ ల వద్ద తనిఖీలు నిర్వహించే సమయంలో తీసుకోవాల్సిన చర్యల గురించి తదితర విషయాలపై పిపిటి ద్వారా అధికారులకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా పరిధిలో అక్రమంగా పశువులను రవాణా చేసే అవకాశం ఉన్నందున, పోలీసులు, పశుసంవర్ధక శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి జిల్లాలో గోవుల అక్రమ రవాణాను, అక్రమ వదను అరికట్టాలని ఎస్పీ తెలిపారు. కర్ణాటక నుండి గోవుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు జిల్లా పరిధిలో 02 చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడం జరిగిందని అవి: నారాయణపేట లో జలపూర్ చేక్ పోస్టు 2) కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలో కృష్ణ బ్రిడ్జ్ చెక్పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెక్పోస్ట దగ్గర పోలీసు, వెటర్నరీ అధికారులు, ఆర్టిఓ స్టాఫ్ అందరు కలిసి పకడ్బందీగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించి గోవుల అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. జిల్లాలోని పశువుల సంతలో కోస్గి, మద్దూర్ లో పశువుల రవాణాకు కావాల్సిన అనుమతి పత్రాలు తనిఖీలు నిర్వహించి, అనుమతులు లేని వాటిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని తెలిపారు. వధశాలకు అనుమతి లేని పశువులను, దూడలు, గోవులను అక్రమంగా రవాణా చేయడం చట్టరీత్యా నేరమని పశువుల వ్యాపారులు ఈ సున్నితమైన అంశాన్ని గమనించాలన్నారు. పశువులను ఒకచోట నుండి మరొక చోటికి తరలించడానికి పశువైద్యాధికారి ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా వెంట ఉండాలన్నారు, పశువుల సంతలో కొనుగోలు చేసిన పశువులను తీసుకొని వస్తున్నట్లయితే వాటిని అమ్మినా వారి వివరాలు, సంబంధిత పశు వైద్యాధికారి ధ్రువీకరించిన ఆరోగ్య, రవాణాకు అనుమతి పత్రాలను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రవాణా చేస్తున్న సమయంలో పశువులకు ఎలాంటి హాని తలపెట్టిన, హింసించిన, వాహనంలో ఎక్కువ తరలించిన, చట్టప్రకారం తరలిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకునే అధికారం పోలీసులకు, పశుసంవర్ధక శాఖ అధికారులకు ఉంటుంది. జిల్లాలో ఎవరైనా అనుమతులు లేకుండా పశువులను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు దృష్టికి వస్తే సంబంధిత పోలీసులకు, లేదా కంట్రోల్ రూమ్ 8712670399 కు సమాచారం అందించాలే తప్ప, స్వయంగా వెళ్లి అక్రమంగా అడ్డుకోనీ గొడవలు సృష్టించినట్లయితే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలియజేశారు. బక్రీద్ పండుగ వరకు సంబంధిత మండలాలలో పోలీస్ అధికారులు పీస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. బక్రీద్ పండుగను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని, చట్టపరమైన నిబంధనలు పాటిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు. జిల్లా ప్రజలకు సంపూర్ణ శాంతి పూర్వకమైన వాతావరణం కల్పించేందుకు శాంతిభద్రతల సమస్యలులేని జిల్లాగా గుర్తింపు పొందడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతతో జిల్లా అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి మహేష్, ఆర్టిఓ మేఘ గాంధీ, సిఐ లు శివ శంకర్, చంద్ర శేఖర్ , రాజేందర్ రెడ్డి, సోమ నర్సయ్య, జిల్లా ఎస్ఐ లు, వెటర్నరీ డాక్టర్లు, విశ్వహిందూ పరిషత్ నాయకులు, తది తరులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న నాలుగు డిఏలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి : విశ్రాంత పీఈటి బి.గోపాలం




**మక్తల్ మేజర్ న్యూస్ :** మక్తల్ మండల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మక్తల్ యస్.టి.ఓ పరిధిలోని పెన్షనర్స్ సంఘం సమావేశానికి అధ్యక్షుడు విశ్రాంత పీఈటి బి.గోపాలం అధ్యక్షత వహించి పెన్షనర్స్ కు గల సమస్యలను పరిష్కరిస్తానని తెలియజేస్తూ, పెన్షనర్స్ అందరూ జూన్ 15 తర్వాత ఈ ఫైలింగ్ చేసుకోవాలని ,పాన్ కార్డ్ ఆధార్ కార్డుతో లింకు చేసుకోవాలని, లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వనివారు యస్.టి.ఓ ఆఫీసులో సమర్పించాలని, పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను ప్రభుత్వము వెంటనే నగదు రూపంలో చెల్లించాలని, అన్ని కార్పొరేట్ హాస్పిటల్ లో పెన్షనర్స్ కు నగదు రహిత వైద్య సేవలు అందించాలని, నూతన పి.ఆర్.సి ను వెంటనే ప్రకటించాలని, మక్తల్ పెన్షనర్స్ సంఘానికి 300 గజాల స్థలాన్ని భవన నిర్మాణం కొరకు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బి.భాస్కర్, గౌరవ అధ్యక్షుడు బి. సంజన, కోశాధికారి సిద్ధి లింగయ్య, సభ్యులు సయ్యద్ మౌలానా, సుజాత, విద్యావతి, మల్లికార్జున్ ,తులసప్ప, దేవన్న, సురేందర్, జగదీష్, నరసయ్య, సత్యనారాయణ ,లింగయ్య, బసన్న , ఖాదర్ బాషా, అశోక్ నలభై మంది సభ్యులు పాల్గొన్నారు.

# వన్నె తగ్గని కాంగ్రెస్

(మొదటిపేజీ తరువాయి)

ఓట్లతో మూడవస్థానంలో ఉండగా పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ ఓట్లకు బిజెపి బారీగానే గండికొట్టింది .కాంగ్రెస్ మెజారిటీ తగ్గినా ఆదిపత్యం మాత్రం తగ్గలేదు. ఇక బిఆర్ఎస్ తన ఓట్లను భారీగానే కొల్పోయి బిజెపి ఖాతాలో చేరినప్పటికి అసెంబ్లీలో ఉన్న ద్వితీయ స్థానాన్ని నిలబెట్టుకోగల్గింది. ఎమ్మెల్యేగా, మంత్రిగా, సిట్టింగ్ ఎంపిగా ఉన్న బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ తండ్రి రాములు మంచితనం సుదర్ఘ రాజకీయ అనుబంధం చాలావరకు ఇక్కడ బిజెపికి లబ్ది చేకూర్చింది. నాగర్‌కర్నూల్ సెగ్మెంట్ పరిశీలిస్తే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ బిఆర్ఎస్‌లు మొదటి రెండవ స్తానంలో నిలవగా బిజెపి అతి తక్కువ ఓట్లు మాత్రమే సాదించగల్గింది. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ మెజారిటీ తగ్గినా ముందంజలోనే ఉంది. ఇక ఇక్కడ బిఆర్ఎస్ ఓట్లకు భారీగా గండి పడ్డాయి. బిజెపి అనూహ్యంగా తన బలం పెంచుకుని ద్వితీయ స్థానంలో నిలవగా బిఆర్ఎస్ మూడవస్థానానికే పరిమితమైంది. కొల్లాపూర్ సెగ్మెంట్‌లో కాంగ్రెస్ బిఆర్ఎస్ ఓట్లను బిజెపి ఎక్కువగానేలాక్కుంది. బిఆర్ఎస్ గతంలోలాగే ద్వితీయ స్తానంలో ఉన్నప్పటికి ఓట్లను భారీగా కోల్పోయింది. ఈ నియోజకవర్గంలో బిజెపి బలాన్ని గణనీయంగా పెంచుకోగల్గింది. ఇక బిఆర్ఎస్ ఉద్యోగ వర్గాల అభిమానాన్ని కోల్పోయింది. పోస్టల్ బ్యాలెట్‌లను పరిశీలిస్తు మొత్తం పోస్టల్‌బ్యాలెట్‌లు 14280పోల్‌కాగా అందులో కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవికి 5,813ఓట్లు రాగా బిజెపి అభ్యర్థి భరత్‌ప్రసాద్‌కు 5,760, బిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు 2,127ఓట్లు మాత్రమే వచ్చాయి.

***ఉత్సాహంగా బిజెపి ఉలుకుపలుకు లేని బిఆర్ఎస్..***

పార్లమెంట్ ఎన్నికల్లో పదేళ్ల అదికారం బిఆర్ఎస్‌ను పతానావస్థకు చేర్చగా నిరంతర పోరాటం కమల వికాసానికి తోడ్పడింది. ఓట్లలెక్కింపు సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవి ప్రతిరౌండ్‌లో ముందంజలో ఉండటం బిజెపి అనూహ్యంగా దూసుకు పోతుండటంతో బిఆర్ఎస్ శ్రేణులు ఢీలా పడ్డాయి.లెక్కింపు పూర్తికాగానే కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవి తను పార్లమెంట్ ప్రజలకు సేవకుడినంటూ ప్రకటించగా బిఆర్ఎస్‌అభ్యర్థి భరత్ ప్రసాద్ హుందాగా తను ఓటమి పాలయినప్పటికి విజయ తీరాల వరకు తీసుకెల్లిన నియోజకవర్గం ప్రజకు కృతజ్ఞతలు తెలిపారు. బిఆర్ఎస్ అభ్యర్థిగానీ ఆపార్టీ మాజీలు గానీ ఓటు వేసిన ప్రజలకు కనీస కృతజ్ఞతలు చెప్పిక పోవడమేగాక తమ ఓటమికి కారణాలను కూడా విష్లేషించలేకపోవడం ఆపార్టీ వర్గాలు ఏస్థాయి డిప్రెషన్‌లోకి వెల్లారో తెల్సి పోతుందంటున్నారు.

## ప్రభుత్వబడిలో విద్యార్థులకు మంచి భవిష్యత్తు



**అమ్రాబాద్ మేజర్‌న్యూస్:** అమ్రాబాద్ జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు బడి ఈడు బాట కార్యక్రమాన్ని కి పిల్లలు చదువుకొని విద్యావంతులు కావాలని మన రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ఈ మంచి కార్యక్రమానికి మీరందరూ సహక రించాలి అని తల్లిదండ్రులను కోరుకుంటున్నారు బడి బాట కార్యక్రమంలో బాగం గా తల్లిదండ్రులు మరియు విద్యార్థులు గ్రామ పెద్దలు  ఎంపీ ఫౌండేషన్ వెంకటేష్ జమీల్ మల్లికార్జున్‌తో కలిసి చర్చిస్తున్న జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ అమ్రాబాద్ ఉపాధ్యాయ బృందం శ్రీరామ్, అనీల్ కుమార్, తుకారాం చందూలాల్ మరియు ఎల్మాపల్లి, కల్ములోని పల్లీ తెలుగు పల్లి గ్రామాలలో బడి బాట కార్యక్రమంలో ఆరవ తరగతి ఏడవ తరగతి, లో కొత్తగా అడ్మిషన్స్  తీసుకోవడం జరిగింది.

## మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన ఉప్పల



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావును ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో శనివారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ కల్వకుర్తి నియోజ కవర్గ సంబంధిం చిన పలు విషయాలను అడిగి తెలుసుకు న్నట్లు ఉప్పల వెంకటేష్ తెలిపారు, అదేవిధంగా పార్టీ కార్యకర్త లకు అండగా ఉండి, బిఆర్ఎస్ పార్టీ నాయకత్వాన్ని బలపం చాలని సూచించినట్లు వెంకటేష్ తెలిపారు, నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని, ప్రభుత్వ కుట్రలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని కెసిఆర్ సూచించినట్లు ఉప్పల వెంకటేష్ పేర్కొన్నారు.

## మానవ మనుగడకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

### - న్యాయమూర్తులు, శ్రీదేవి, కావ్య




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మానవ మనుగడకు ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి, జూనియర్ సివిల్ జడ్జి కావ్య సూచించారు. శనివారం పట్టణంలోని కోర్టు ఆవరణలో వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే సందర్భంగా మొక్కలు నాటి నీరు పోశారు. న్యాయమూర్తులు మాట్లాడుతూ కాలుష్య నివారణకు చెట్లు ఎంతో కీలకమని, నాటి మొక్కలే రేపటి వృక్షాలన్నారు, భావితరాల భవిష్యత్తు కోసం విరివిగా మొక్కలునాటాలన్నారు,నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలన్నారు, ఈ కార్యక్రమంలో కల్వకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున, ఎస్సైలు మాధవరెడ్డి, వీరబాబు, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## రామోజీరావు మరణం ఎంతో బాధాకరం

### : ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్



**వడ్డేపల్లి మేజర్‌న్యూస్:** అలుపెరగని పోరాట యోధుడు ఆదర్శ మూర్తి దార్శనికుడు స్ఫూర్తి ప్రదాత ఈనాడు గ్రూపు సంస్థలలో ఎందరికో ఉపాధి కల్పించిన ఆదర్శమూర్తి ఈనాడు పాఠకుల గుండెల్లో తనదైన ముద్ర వేసుకున్న మహనీయుడు కీర్తిశేషులు చెరుకూరి రామోజీరావుకి వడ్డేపల్లి మున్సిపాలిటీ శాంతినగర్‌లో మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి టౌన్ అధ్యక్షులు చిన్ని బాబు  వడ్డేపల్లి మండల అధ్యక్షుడు బంగారు రామకృష్ణారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రామాపురం జగన్ గౌడ్ కౌన్సిలర్ ఆంజనేయులు  కో ఆప్షన్ నెంబర్ మైనుద్దీన్ పచ్చర్ల కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మన పంతం - టిబి అంతం : టీబీ నోడల్ పర్సన్ జయప్రకాశ్



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** గత రెండు వారాలుగా దగ్గు, జ్వరము, ఆయాసం, ఆకలి మందగించటం, తలనొప్పి, బరువు తగ్గటం లాంటి లక్షణాలు ఉన్న ప్రతీ ఒక్కరూ తప్పకుండగా  టిబి పరీక్షలు చేయించుకోవాలని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి నోడల్ పర్సన్ జయప్రకాశ్ చెప్పారు. శనివారం ఆయన రాజోలి మండల పరిధిలోని తుమ్మిల్ల గ్రామం లో వైద్య ఆరోగ్య సిబ్బంది తో కలిసి సుడిగాలి పర్యటన చేశారు. ఇంటింటికి తిరిగి టిబి సర్వే చేశారు. ఈ సందర్భంగా ఆయనక్షయ వ్యాధి పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ పొగత్రాగేవారు, మత్తు పదార్థాలు త్రాగేవారు, పాన్‌పరాగ్‌లు, గుట్కా, నశ్యం తదితర వాటిని తీసుకొనే వారు తప్పకుండా టిబి పరీక్షలు చేయించుకోవాలని ఆయన అన్నారు.అనుమానితులు, లక్షణాలు ఉన్న వారు మా ఏఎన్ఎంలను గానీ ఆశా లను గానీ కలిసి వారి దగ్గర ఉన్న స్పూటం కప్ తీసుకుని తెల్లవారుజామున దగ్గు వచ్చినపుడు బాగా గట్టిగా దగ్గి అందులో గళ్ళ వేసి మూత సరిగా పెట్టి, ఆ డబ్బా పైన అడ్రస్ రాసి మా సిబ్బందికి ఇవ్వాలని ఆయన తెలిపారు. ఆశాలు రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నకు గళ్ళ డబ్బాలను తీసుకొనివచ్చిన తరువాత టిబి రిజిష్టర్ లో వివరాలు నమోదు చేసి వాటిని ప్రతీ రోజూ టి హబ్‌వాహనంలో గద్వాల్ కు పంపడం జరుగుతుందని ఆయన అన్నారు. గళ్ళ పరీక్ష లో గానీ, ఎక్స్ రే  రిపోర్టు లో గానీ పాజిటివ్ రిపోర్టు వస్తే టిబి మందులను 6నెలల వరకు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, అందుకుగాను క్షయ వ్యాధి రోగి యొక్క ఆధార్ కార్డు, బ్యాంకు ఎకౌంటు నంబర్ జిరాక్స్ కాపీ ఇవ్వాలని ఆయన వివరించారు. టిబి మందులతో పాటుగా, పౌష్టిక ఆహారం తీసుకుంటే త్వరగా కోలుకుని, ఆరోగ్యంగా, క్షేమంగా ఉంటారని, టిబి వచ్చినంత మాత్రాన భయపడవలసిన అవసరం లేదని టిబి మందులు వాడితే పూర్తిగా తగ్గిపోతుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం టిబి రోగికి మందులతో పాటుగా, ప్రతి నెల 500 రూపాయాలు చొప్పున 6నెలల వరకు 3వేల రూపాయాలు వారి బ్యాంకు ఖాతాలో జామచేయడం జరుగుతుందని , టిబి నీ అంతం చేయటానికి అందరి కృషి చేయాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రంజిత్ కుమార్, ఆశా లు రాజేశ్వరి, రామలక్ష్మి, జగన్ మాత వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## రామోజీరావు చిత్రపటాన్నికి నివాళులు ఆర్పించిన జెడ్పి చైర్ పర్సన్, మున్సిపల్ చైర్మన్



**గద్వాల మేజర్‌న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సరిత క్యాంప్ కార్యాలయంలో సినీ, మీడియా రంగంలో తనదైన ముద్ర వేసిన వ్యక్తి రామోజీరావు అకాల మరణం చెందిన ఆయన చిత్రపటాన్నికి  జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత  మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్‌తో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడు తూ సినిమారంగంలో, మీడియా రంగంలో నూహ్యామై నటువంటి మార్పులు తీసుకువచ్చి ఎప్పటికప్పుడు ప్రజాక్షేత్రంలో ప్రశ్నించే గొంతుకగా వెలుగెత్తిన అక్షర యోధుడు రామోజీరావు మరణం మీడియా రంగానికి,అటు సిని రంగానికి తీరని లోటని జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ పేర్కొన్నారు. 1974లో ఈనాడు పేపర్ ను స్థాపించి పత్రికా రంగంలో తనదైన ముద్రను వేశారని ఆయన అన్నారు. తెలుగు భాషను కాపాడుకునేందుకు ప్రతి అక్షరం తెలుగులోనే రాయాలని సంకల్పించి,  తెలుగు వెలుగు మాసపత్రికను స్థాపించారని ఆయన గుర్తు చేశారు. ఉషా కిరణ్ మూవీస్ ను స్థాపించి  ప్రపంచ గుర్తింపు పొందిన ఫిలిం సిటీని ఏర్పాటు చేసి తెలుగు చలనచిత్ర రంగంలో చెరిగిపోని ముద్ర వేసిన ఘనత రామోజీరావు కు దక్కుతుందని మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇసాక్, కౌన్సిలర్ నరహరి గౌడ్, నాగేంద్ర యాదవ్, డిటిడిసి నర్సింహులు, తుమ్మల నర్సింహులు, నాగ శంకర్, మోహన్ రావు, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, టిఎన్ఆర్ జగదీష్, జమ్మిచేడు ఆనంద్, గోపాల్ వర్మ, నంబర్ నర్సింహులు, ఆనంద్ గౌడ్, ఏకే వెంకటన్న, అచ్చన్న గౌడ్, ఉప్పేరు సుభాన్, చిరు, రాఘవేంద్ర, వడ్డే నర్సింహులు, అనంతపురం రాముడు తదితరులు ఉన్నారు.

## లబ్ధిదారులకు వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలి

### - సిఐటియు జిల్లా అధ్యక్షుడు బి, ఆంజనేయులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** గత సంవత్సరంలో లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు భూషమని ఆంజనేయులు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని సిఐటియు భవనంలో డబల్ బెడ్ రూ మ్ ఇండ్ల లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సమావేశానికి బిసి సబ్ ప్లాన్ తాలూకా నాయకులు రమేష్ చారి, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఏపీ మల్లయ్య హాజరయ్యారు, ఈ సందర్భంగా వారు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో గత ప్రభుత్వంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆనేక రూపాల్లో ఆందోళన నిర్వహించామని గుర్తు చేశారు, చివరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లక్కీ డ్రా ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి, లిస్టు ప్రకటించి సంవత్సరం దాటుతున్నప్పటికీ ఇప్పటివరకు లబ్ధిదారకు ఇళ్లను చూపలేదని ఆవేదన వ్యక్తం చేశారు, గతప్రభుత్వం నిర్లక్ష్యంవల్ల లబ్ధిదారులు నష్టపోయారని, ఇప్పటికైనా కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో లబ్ధిదారులకు వెంటనే ఇండ్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు, ఇండ్లకు ఏమైనా మరమ్మతులు ఉంటే వెంటనే పనులు చేపట్టి పూర్తి చేయాలని కోరారు, లేనిపక్షంలో లబ్ధిదారులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో ఎస్, శ్రీనివాసులు, భాగ్యమ్మ, జయమ్మ, వెంకటాచారి, జాజాల పర్వతమ్మ, సువర్ణ, అంజనమ్మ, నరసింహ, మల్లేష్, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి జన్మదిన వేడుక

### - కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపిన జెడ్పి చైర్ పర్సన్, మున్సిపల్ చైర్మన్



**గద్వాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సరిత క్యాంప్ కార్యాలయంలో టిపిసిసి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి జన్మదినం సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకలో  జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ సమక్షంలో కేక్ కటింగ్ చేయించి, శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యువతలో ప్రశ్నించే తత్వం పెంపొందించడంతో పాటు యువతకు మార్గదర్శక నిలుస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇసాక్,కౌన్సిలర్ నరహరి గౌడ్, నాగేంద్ర యాదవ్, డిటిడిసి నర్సింహులు, తుమ్మల నర్సింహులు, నాగ శంకర్,మోహన్ రావు,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, టిఎన్ఆర్ జగదీష్, జమ్మిచేడు ఆనంద్, గోపాల్ వర్మ, నంబర్ నర్సింహులు, ఆనంద్ గౌడ్, ఏ కె వెంకటన్న, అచ్చన్న గౌడ్, ఉప్పేరు సుభాన్, చిరు, రాఘవేంద్ర, వడ్డే నర్సింహులు,జమ్మిచేడు రాము, అనంతపురం రాముడు, రవి వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

**Public Notice For Change of Name**

1. KISHAN (New Name) S/o RAMULU, Previously callled DEVAMMA (Old Name) R/o H.No.3-94/4, Rajunaik Tanda Village of Koilkonda Mandal of Mahabubnagar District, Telangana State - 509371 do here by Change My Name From DEVAMMA (old Name), to my subscribing name KISHAN (New Name) with immediate effect.

## నీట్ ఫలితాల్లో అవకతవకలపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ చేపట్టాలి

### -యూత్ కాంగ్రెస్ నాయకులు ఆలూరి కర్ణ బాబు



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** నీట్ ఫలితాల్లో అవకతవకలపై దర్యాప్తు చేయడానికి ఉన్నత స్థాయి నిపుణుల కమిటీని ఏర్పాటు చెయ్యాలని అచ్చంపేట యూత్ కాంగ్రెస్ నాయకులు ఆలూరి కర్ణ బాబు డిమాండ్ చేశారు 67 మందికి 720/720 వచ్చాయి పలువురు 718, 719మార్కులు పొందారు. ౦4,-1 మార్కుల విధానంలో ఇది సాధ్యం కాదు కావున నీట్ యూజి 2024 పరీక్షలో అవకతల ఆరోపణలపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ఉన్నత స్థాయి విచారణ జరపాలని అచ్చంపేట యూత్ నాయకులు డిమాండ్ చేశారు అవకతల ఆరోపణలు నిజమని తేలితే, 2024 నీట్ యుజి పరీక్షను పునః నిర్వహించాలని అలాగే విద్యార్థులకు తగిన న్యాయం చెయ్యాలని లేని పక్షంలో యూత్ కాంగ్రెస్ ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఆలూరి కర్ణ బాబు, టౌన్ ప్రెసిడెంట్ ఈశ్వర్ లాల్, ఎన్ ఎస్ యు ఐ సోహెల్ షరీఫ్ , జక్క రాజేందర్,సురేష్, సాధిక్, ఫయాజ్,తదితరులు పాల్గొన్నారు.

## పాఠ్య పుస్తకాలు పంపిణీ



**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాలపేట రేవల్లి మండలాల పాఠశాలలకు మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో ఎంఈఓ,శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఉచితంగా పాఠ్యపుస్తకాలను ఆయా పాఠశాల హెచ్ఎం లకు అంద చేశారు ఉమ్మడి మండలాల్లోని ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాల కేజీబీవీ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసినట్లు ఎంఈఓ తెలిపారు ఈకార్యక్రమంలో ఆయా పాఠశాల హెచ్ఎంలు సిబ్బంది పాల్గొన్నారు.

## మా గ్రామానికి బీటీ రోడ్డు వేయండి

### - నవాబుపేట్ యువ నాయకుడు శ్రీకాంత్ ముదిరాజ్



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** నవాబుపేట మండల పరిధిలోని దయాపంతులపల్లి నుండి హాజిలాపూర్ గ్రామం గుండా వివిధ తాండా లకు వెళ్లే రోడ్డు ధీనమైన పరిస్థితిలో ఉన్నది అని హాజిలాపూర్ గ్రామ యువకుడు శ్రీకాంత్ ముదిరాజ్ తనదైనశైలిలో ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డిని రోడ్డుబీటీ రోడ్డు మంజూరు చేయాలని కోరారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నాయకులు వస్తున్నారు కానీ రోడ్డు రూపురేఖలు మాత్రం మారడం లేదని ఆయన ఆరోపించారు. ప్రస్తుత అకాల వర్షాకాలంలో వాహనదారులకు ఇబ్బందిగా ఉండడంతో వచ్చిపోయే సమయంలో ప్రమాదం జరిగే అవకాశం ఉందని అన్నారు.అతి తొందరలోనే దయపంతులపల్లి గ్రామం నుంచి రాంసింగ్ తండా గ్రామపంచాయతీ చివరి వరకు డాంబర్ రోడ్డు వేయగలరని శ్రీకాంత్ ముదిరాజ్ ఆరోపించారు.

# 2వ జాతీయ లోక్ అదాలత్ లో 17387 కేసుల పరిష్కారం

## - జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు






**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** కక్షిదారులకు సత్వర న్యాయం అందించడానికి లోక్ అదాలత్ సరైన వేదిక అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి. రాజేష్ బాబు అన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కోర్టు కాంప్లెక్స్‌లో నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమాన్ని జిల్లా జడ్జి ప్రారంభించి పలు కేసులను కక్షిదారుల సమక్షంలో అప్పటికప్పుడే రాజీమార్గం ద్వారా పరిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రథమ శ్రేణి న్యాయమూర్తి డి. రాజేష్ బాబు మాట్లాడుతూ రాజీ మార్గమే రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు కేసులను రాజీ కుదుర్చు కుని విలువైన డబ్బు, సమయం ఆదా చేసుకోవాలన్నారు. క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయాలే వ్యక్తి కష్ట, సుఖాలను నిర్ణయిస్తాయ న్నారు. రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకుంటే బహుళ ప్రయోజనాలు ఉన్నాయన్నారు. లోక్ అదాలత్లో పరిష్కరించే కేసులకు అప్పీలు ఉండదని పేర్కొన్నారు. లోక్ అదాలత్ కేసులు పరిష్కరించుకుంటే సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. నాగర్ కర్నూలు జిల్లా కోర్టుతోపాటు కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట పట్టణాల్లోని కోర్టుల్లో నిర్వహించిన లోక్ అదాలత్ ద్వారా 17387 కేసులు, వివిధ బ్యాంకు కేసుల్లో రాజీ కుదరగా, దాదాపు రూ.35 లక్షల 3183 రూపాయల సెటిల్‌మెంట్ అయినట్లు జడ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సబిత, జూనియర్ సివిల్ జడ్జి మౌనిక, మరో జూనియర్ సివిల్ జడ్జి కే మమత రెడ్డి, బార్ అసోసియేషన్ కార్యదర్శి పర్వత్ రెడ్డి ఇతర న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# దశల వారి ఆందోళనకు సిద్ధం కావాలి

## - ఎస్‌డబ్ల్యూఎఫ్, ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వీరాంజనేయులు



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** మున్సిపల్ కాంట్రాక్ట్.. ఔట్సోర్సింగ్ కార్మికుల డిమాండ్ సాధన కోసం దశల వారి ఆందోళనకు సిద్ధం కావాలని ఎస్‌డబ్ల్యూఎఫ్, ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వీరాంజనేయులు, సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ కార్మికులకు పిలుపునిచ్చారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మున్సిపల్ పట్టణ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణ అధ్యక్షతన శనివారం బాదేపల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో జడ్చర్ల మున్సిపాలిటీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించి భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అధ్యక్షుడు వీరాంజనేయులు, రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో 10 ఏళ్ళు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను 4వేజ్ కోడ్ లుగా మారుస్తూ కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ చట్టాలను అడ్డుకోవాల్సిన అవసరం కార్మికులకు ఉందని పిలుపునిచ్చారు. మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ కార్మికుల వేతనాలు పెంచకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని మండిపడ్డారు. రాష్ట్ర కమిటీ సూచన మేరకు దశల వారి పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలన్నారు. జూన్ 11 తేదీ నుండి 15వ తేదీ వరకు . కమిషనర్ లకు స్థానిక సమస్యలపై వినతి పత్రాలు ఇవ్వాలని,జూన్ 16,17న ఎంపీ, ఎమ్మెల్యేలకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేయుటకు వినతి పత్రాలు ఇవ్వాలని,జూన్ 18 నుండి 22 నుండి స్థానిక ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇవ్వాలని, జూన్ 26వ తేదీన కలెక్టరేట్ ముందు ధర్నా చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సీఐటీయూ నాయకులు తెలుగు సత్తయ్య, భాగీ కృష్ణ, పట్టణ కమిటీ అధ్యక్షులు మహేష్, ఉపాధ్యక్షులు కేశవులు, కార్యదర్శులు విజయకుమార్, విద్యాసాగర్, ఫిట్టర్ యాదయ్య, ఎలక్ట్రిషన్ కరీమ్, కార్మికురాలు అలివేలు,యాదమ్మ,, భారతి, అనురాధ, అరుణ,స్వరూప,చంద్రకళ,నాగసాల యాదమ్మ, శివలీల, కార్మికులు పాల్గొన్నారు.

# తెలుగు జర్నలిజన్ని విప్లవాత్మకంగా మార్చిన దార్శనికుడు రామోజీరావు

## - టీయుడబ్ల్యూజే (%ఎ%-143) రాష్ట్ర కమిటీ సభ్యులు చందునాయక్



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ఈటీవీ ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మృతి దేశంలోనే తెలుగు వారికే కాకుండా ప్రపంచంలోనే తెలుగు ప్రజలకు, జర్నలిజానికి తీరని లోటు అని టి యు డబ్ల్యూ జే (%ఎ%౦143) రాష్ట్ర కమిటీ సభ్యులు చందు నాయక్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రత్యేకంగా తెలుగు భాష అభివృద్ధికి జర్నలిజం ద్వారా ఆయన కృషి ఎనలేనిదని, తన సేవలతో మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ రంగాల్లో ప్రపంచంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పిన వ్యక్తి ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు అని అన్నారు. తెలుగు పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టించి, తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని, గుర్తింపును కల్పించుకున్న వ్యక్తి అని, ఈనాడు పత్రికనే కాదని, ఈటీవీ గ్రూపు ఆఫ్ ఛానెల్స్ ఏర్పాటు చేసి తెలుగు జర్నలిజంలో ఒక చరిత్ర సృష్టించిన వ్యక్తి రామోజీ రావు అని కొనియాడారు. ఆయన అనారోగ్యంతో మృతిచెందడం చాలా బాధాకరమని ఆయన మృతిని జీర్ణించుకోలేకపోతున్నామని అన్నారు. తెలుగు జర్నలిజానికి వారు అందించిన సేవలు చిరస్మరణీయని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని తెలిపారు. ఒక సామాన్య కుటుంబంలో పుట్టిన రామోజీ రావు అసామాన్య విజయాలు సాధించారని, తెలుగు జర్నలిజాన్ని ఓ మలుపు తిప్పిన ఘనత రామోజీరావుకి దక్కుతుందని తెలిపారు. ఈనాడు పత్రిక, రామోజీ ఫిల్మ్ సిటీ ద్వారా ప్రపంచానికి తెలుగు వారి ఘనతను చాటిన ఘనుడని, పత్రిక, టీవీ, సినిమా రంగాల్లో రామోజీరావు సాధించిన విజయాలు తెలుగు జాతికి గర్వకారణమని, యావత్ ప్రపంచానికి తెలుగు శక్తిని చాటిచెప్పిన రామోజీరావు చిరస్థాయిగా నిలిచిపోతారని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## మాజీ మార్కెట్ డైరెక్టర్ హీర్యా నాయక్ మృతి

### - సంతాపం తెలిపిన జడ్పీ వైస్ చైర్మన్ బిఆర్ఎస్ నాయకులు



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల మండలం రామస్వామిగుట్ట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మార్కెట్ డైరక్టర్ హీర్యానాయక్ అనారోగ్యంతో శనివారం ఉదయం మరణించారు. ఈ మేరకు సమాచారం అందుకున్న పలువురు జడ్పీ వైస్ చైర్మన్‌తో పాటు బిఆర్ఎస్ నాయకులు మృతుడి స్వగ్రామానికి చేరుకొని నివాళులర్పించారు. అంతిమయాత్రలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, పార్టీ మండల అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ లక్ష్మి శంకర్ నాయక్, మాజీ మూధ డైరెక్టర్స్ ఇంతియాజ్ ఖాన్, మీనిగ శ్రీకాంత్, టైగర్ నర్సింహులు, అబ్దుల్లా, వీరస్వామి, థార్యా నాయక్, శంకర్ నాయక్ ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌ను కలిసిన చిన్న తాండ్ర పాడు గ్రామస్తులు



**ఐజ, మేజర్‌న్యూస్:** అలంపూర్ తాలూకా ఐజ మండలం చిన్నతండపాడు గ్రామానికి చెందిన గ్రామస్తులు గ్రామంలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారం కొరకై అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ను కలసి విన్నవించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి వారికి గృహ జ్యోతి పథకం కింద ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి. గ్రామంలో అర్హత గల వ్యక్తులకు పెన్షన్లు ఇవ్వాలి. కుక్కల రాముడు ఇంటి వైపు కొళాయి కనెక్షన్ ఇచ్చి నీటి ఇబ్బందిని పరిష్కరించాలి. ఇటీవల విద్యుత్ షాక్ తో మరణించిన భీమన్న కుటుంబాన్ని ఆదుకోవాలి. గ్రామంలో ఉన్న చెరువు పూడికను రైతులకు ఉచితంగా ట్రాన్స్పోర్ట్ చేసే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి. మన ఊరు రోడ్డు చాలా తీవ్రంగా దెబ్బతిన్నది కావున కొత్తగా బి.టి రోడ్డు వేయించాలని ఆయనను కోరనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ మహేష్ నాయుడు, పాలవాయి రంగన్న, కె. రవీంద్ర ధీర హనుమంతు నాయుడు, గిరిబాబు, కేసరమన్న, సత్య రాముడు, పరశురాముడు, మహేష్ పాల్గొన్నారు.

## సింగిల్ విండో నందు సోనా మరియు ఆర్.ఎన్.ఆర్. వరి విత్తనాల అమ్మకం



**ఐజ.మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ వారు సరఫరా చేస్తున్న ఆర్ఎన్ఆర్ మరియు సోనా మసూరి వరి విత్తనాలు స్థానిక సింగిల్ విండో కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని పిఏసిఎస్ అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డి తెలిపారు. 25 కేజీల ఆర్ ఎన్ ఆర్ వడ్ల పాకెట్ రూ:1094/-మరియు 25 కేజీల సోనా మసూరి వరి ప్యాకెట్ రూ:1083/-ధరతో విక్రయిస్తున్నట్లు ఆయన తెలిపారు. వడ్ల ప్యాకెట్లు కావలసిన రైతులు తమ ఆధార్ కార్డు పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ కాపీ తో సంప్రదించాలని ఆయన కోరారు. వరి ప్యాకెట్ కొన్న రైతులు మా కార్యాలయం ఇచ్చే రసీదు మరియు వరి బస్తాకు ఉండే గ్యారెంటీ కార్డును భద్రంగా తీసి పెట్టుకోవాలని, ఈ వరి విత్తనాలు మొలకెత్తడంలో తేడా వచ్చిన పక్షంలో రాష్ట్ర వితనాభివృద్ధి సంస్థను సంప్రదించే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.

# బహుజనులు రాజ్యాధికారం కోసం ఐక్యం కావాలి

**- ధిక్కార కవిత్వం పుస్తకావిష్కరణ**

**- తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్, కవులు రచయితలు**



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** బహుజనులు ఐక్యంగా పోరాటం చేయాలని అప్పుడే రాజ్యాధికారం సాధ్యమవుతుందని తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్‌అన్నారు. శనివారం హైదరాబాద్ లోని రవీంద్రభారతి మీనీహాల్ లో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ,నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక సంయుక్త ఆధ్వర్యంలో వనపట్ల సుబ్బయ్య డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ సంపాదకత్వంలో వెలువడిన ధిక్కార కవితా సంకలనాన్ని జూలూరు గౌరిశంకర్ ,%మీాజ% కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహిత గోరటివెంకన్న,లు ఆవిష్కరించారు. ఈ సభకు చరిత్ర కారులు విమర్శకులు సంపాదకులు డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ సభాధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జూలూరు గౌరీ శంకర్ మాట్లాడుతూ చరిత్రలో ఇంత గొప్ప పుస్తకం తెచ్చినందుకు అభినందించారు.బహుజనుల చైతన్య పతాకాలుగ సంకలనంలో కవిత్వాలు ఉన్నాయన్నారు.దిక్కారా పుస్తకం సాక్షిగా కవులు ఎటువైపు ఉన్నారని ప్రశ్నించారు. దేశంలో స్వతంత్రం వచ్చిన ఇప్పటివరకు ప్రధాన మంత్రులు మంత్రులు మారిన అత్యధిక భాగంగా ఉన్న అత్యధిక భాగంగా ఉన్న బీసీలను దామాషా ప్రకారం వారికి రాజ్యాధికారం రావడంలేదని ఆయన విమర్శించారు. బహుజనుల కోసం దిక్కర స్వరంతో ఉద్యమించాలని సంఘటితంగా సమైక్యమై ఒకే వేదికపైకి వచ్చి ఉద్యమించాలని సమయం ఆసన్నమైందని మీరంతా కవితా వర్షంలో కురవాలని వెంటాడే కలాలకు పని చెప్పాలని ఐక్యంగా పోరాడితే విజయం సాధిస్తామని బీసీలకు న్యాయం చేద్దామని జూలూరు పిలుపునిచ్చారు. సమాజ చైతన్యం కోసం ప్రయత్నం చేసిన సంకలనం అభినందనీయమసంపాదకత్వం వహించిన సంగిశెట్టి, వనపట్ల సుబ్బయ్యలను అభినందించారు. తెలంగాణఅమరవీరుల్లో బీసీలే ఎక్కువ,సకల జనుల సమ్మె.లో పాల్గొన్నది బిసిలే..మోదీతలొంచినా, చంద్రబాబు ను గద్దె ఎక్కించింది బిసి లే అన్నారు. దేశంలోమతోన్మాదాన్ని తిప్పిగొట్టాలి. బిసిలను ఊచ కోత కోయడంలో కాంగ్రెస్,బిజెపి ఊచ కోత కోయడంలో పోటీపడ్డవేనని దిక్కులేక ఇప్పుడు బిసి ల కుల గణన నినాదం ఎత్తుకున్నారు..స్వాతంత్ర్యం వస్తే మా బహుజనుల కు ఏమిస్తారని పూలే అడిగిన ప్రశ్నకు ఇప్పటివరకు సమాధానం లేదు.దేశంలో స్వాతంత్ర్యం వచ్చి ప్రధాన మంత్రులు మారినా..ఇప్పటివరకు బహుజనులకు న్యాయం జరగలేదన్నారు. దేశంలో సింహభాగం బిసిలున్నా దామాషా ప్రకారం వారికి రాజ్యాధికారం దక్కడం లేదన్నారు...ఎస్ సి,ఎస్ టి ల మాదిరిగా చట్టసభల్లో బిసి లకుసమంగా ప్రాతినిధ్యం లేదన్నారు.దానికోసంబహుజనులంతా ధిక్కార స్వరంతో ఉద్యమించాలన్నారు.దేశంలో 75 కోట్ల బిసిల హక్కులకోసం పోరాడే సమయం%ౌ %ఆసన్నమైందన్నారు..బిసిలంతా సమైక్యంగాఒకే వేదికమీదకు వచ్చి వుద్యమాంచాలన్నారు.బిసి కవులారా! ఇది బిసి కాలం..బిసి సందర్భం.. మీరంతా వర్షంలా కురవాలి.వెంటాడే కలాలకు పనిచెప్పాలన్నారు.బిసి వర్గాలన్నీ ఏకం కావాలన్నారు..ఐక్యంగా పోరాడితే విజయం సాధిస్తామన్నారు..స్వతంత్ర దేశంలో స్వాతంత్ర్యం లేని బిసిలకు న్యాయంచేద్దాం అని జూలూరు అన్నారు. దేశంలో ఎస్సి,ఎస్ టి, బిసిలు, మైనార్టీలఓట్లతోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటవుతున్నా, అధికారంలో మాత్రం తగిన భాగస్వామ్యం, ప్రాతినిధ్యం దక్కడంలేదు..అన్యాయం జరుగుతోందన్నారు. దామాషా ప్రకారం బహుజనులకు అధికారం దక్కే వరకు పోరాటం చేయాల్సిన అవసరముందన్నారు. ఫోర్త్ ఎస్టేట్‌గా చెప్పబడే "లెజిస్లేచర్,న్యాయ,కార్య నిర్వాహక,,మీడియా " రంగాల్లో బహుజనులకు ప్రాతినిధ్యం లభించేవరకు "ధిక్కార" స్వరం తప్పద న్నారు.పూలేకు భారతరత్న ఇవ్వాలని ఆయన.. ఆకాంక్షించారు. %మీాజ% కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత గోరటి వెంకన్న మాట్లాడుతూ దేశంలో బహుజన చైతన్యం అవసరముందన్నారు. కులగణన చేయాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు..రిజర్వేషన్లలో కలాల లెక్కలు తేలనిదే ' పంచాయితీ' లకు తెరపడదన్నారు.పాలక వర్గాల కుట్రలు తెలుసుకొని బహుజనులు ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో కవి రచయిత్రి ఉషారాణి,వెల్దండి శ్రీదర్ , కవి రచయిత మానవ హక్కుల కార్యకర్త ఉప్పల బాలరాజు లు ప్రసంగించారు. కందికొండ మోహన్, ఎదిరేపల్లి కాశన్న ,కల్వకోలు మద్దిలేటి మచ్చల దినకర్ వెంకట్ పవార్ ఖాజా తగుళ్ల గోపాలు గోరటి రమేష్ వద్దిరాజు ప్రవీణ్ రాఘవేందర్ విజయ్ కాంత్ జయప్రకాష్ కాశీదాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాతీయ లోక్ అదాలత్ లో 3559 కేసుల పరిష్కారం : జిల్లా న్యాయమూర్తి కె.కుష



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** సుప్రీంకోర్టు ఆదేశానుసారం శనివారం గద్వాల కోర్టు ఆవరణలో జరిగిన జాతీయ లోక్ ఆదాలతో లో మొత్తం 3559 కేసులు పరిష్కా రమైనట్లు లోక్ అదాలతో చైర్మన్, జిల్లా న్యాయమూర్తి కె. కుష తెలిపారు. వీటిలో 3018 క్రిమినల్ కేసులు, 13 సివిల్ కేసులు, 23 సైబర్ క్రైమ్ కేసులు, ఏక్సైజ్ కేసులు, 2 బ్యాంక్ లిటిగేషన్ కేసులు, 3 ప్రలిటిగేషన్ కేసులు, విద్యుత్ పిఎల్సీ 500, వీటిలో రూ.7,56,500 వైన్ ద్వారా వసూలు చేసినట్లు, ఇరువర్గాల వారిని రాజీ కుదిర్చి పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంతో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గంట కవితాదేవి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి డి. ఉదయ్ నాయక్, అడిషనల్ పిపి త్రిపాఠి, ఎస్ఐలు, కోర్టు సిబ్బంది, బ్యాంక్ అధికారులు, కక్షిదారులు పాల్గొన్నారు.

## ఆనారోగ్యంతో యువతి మృతి



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండలంలోని జూపల్లి గ్రామానికి చెందిన ఆలేటి సైదమ్మ, రవిలకు ఇద్దరు కూతుళ్లు పెద్ద కుతూరు ఆలేటి మమత (18)గత ఐదు రోజుల క్రితం ఆనారోగ్యం తో బాధపడుతుండడంతో చికిత్సకోసం కల్వకుర్తిలోని ఓప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. మెరుగైన చికిత్సకోసం కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ఓప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం ఉస్మానియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్సపొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందింది. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు చారకొండ హెడ్ కానిస్టేబులు కేసునమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు. మమత మృతదేహానికి ఉస్మానియా ఆసుపత్రిలో పోస్టుమార్థం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు హెడాకానిస్టేబులు శ్రీనివాసులు తెలిపారు.

## న్యాయమైన తీర్పుల పట్ల కోర్టులపై

# ప్రజలకు విశ్వాసం పెరుగుతుంది

**● డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు భీంరెడ్డి**



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 08)ః న్యాయమైన తీర్పులు కోర్టులు ఇవ్వడం పట్ల ప్రజలకు కోర్టుల పైన మరింత విశ్వాసం పెరుగుతుందని డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు భీంరెడ్డి అన్నారు. శనివారం కుల్కచర్ల మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ... చౌడాపూర్ మండల పరిధిలోని పాచావుకుంట తండాలో ఈనెల 5న ఇద్దరు వృద్ధులు విద్యుత్ ఘాతానికి గురై మరణించిన జాతీయ పక్షి నెమలిని కోసుకొని తిన్నారు. విషయం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు విచారణ చేపట్టి ఇద్దరు వృద్ధులపై వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచారు. అనాగరికతలో ఉంటూ చనిపోయిన నెమలిని తిన్న వృద్ధులకు కోర్టు మానవత దృక్పథంతో బెయిల్ మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమని భీంరెడ్డి పేర్కొన్నారు. ఇలాంటి న్యాయమైన తీర్పులు ఇవ్వడం పట్ల కోర్టుల పైన ప్రజలకు మరింత విశ్వాసం పెరుగుతుందని ఆయన అన్నారు.

# చిర్యాల్ అలయంకు పొట్టేతిన భక్తులు

**ఆలయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం**






కీసర,మేజర్ న్యూస్:భక్తుల కొంగుబంగారం, సంకల్పసిద్ధిగా పేరొందిన శ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానంకు భక్తులు పెద్దఎతున్న తరలివచ్చారు. నగరం నలుమూలల నుండి భక్తులు శనివారం విచ్చేసి స్వామి వారి సేవలో భక్తిశ్రద్ధలతో కుటుంబసభ్యులతో సాయంత్రం వరకు గడిపారు. ఈ మేరకు ఆలయ చైర్మన్ మలారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరీలు శ్రీ శ్రీ శ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు వడ్డించారు. ప్రతి శనివారం ఆలయ వద్ద అన్నదాన కార్యక్రమం చైర్మన్ లక్ష్మీనారాయణ తెలియజేశారు.

## ఘనంగా మాజీ సర్పంచ్ కొన్నింటి సురేష్ జన్మదిన వేడుకలు



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (జూన్ 08)ః చిన్న కోల్కుంద సర్పంచ్ కొనింటి సురేష్ పుట్టినరోజు వేడుకలను స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ బంజారాహిల్స్ లోని ఆయన నివాసంలో కేకు కట్ చేసి సురేష్ కు తినిపించి, శాలువాతో సత్కరించారు. అనంతరం స్పీకర్ ప్రసాద్ మాట్లాడుతూ... సురేష్ లాంటి యువకులు రాష్ట్ర రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు సేవలు చేయాలని సూచించారు. అలాగే సర్పంచ్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయిలో అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రజలకు ఉన్నతమైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ కాంగ్రెస్ నాయకులు పి. మల్లేశం, ఎస్. రవి, ఎస్. రాజు, ఏ. సామెలు తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావు మృతి బాధాకరం

**● మాజీసర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కె.రాజిరెడ్డి**



దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 08)ః రహస్యాలు లేని అక్షర పథం ఈనాడు టీవీ రేడియో ఫుడ్స్ వస్త్రాల ప్రజాహిత వ్యాపారంలో సేవా నిరతి కనబర్చిన రామోజీ రావు మృతి తెలుగు ప్రజల దురదృష్ట కరం అని దోమ మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె రాజిరెడ్డి ద్రిగ్బ్రంతి వ్యక్త పరిచారు. తెలుగు భాషలో ప్రాంతీయ మీడియాను స్థాపించి అనేక రాష్ట్రాల్లో పలు బాషల్లో టీవీ ఛానళ్ల ద్వారా భారత దేశంలోనే పేరు తెప్పించిన అక్షర యోధుడు విభిన్న వ్యాపారాల్లోను ప్రజా పక్షమే రామోజీ నైజం ఫిల్మ్ సిటీ నిర్మాణం తో సినీ రంగానికే తెలంగాణను సినీ కేంద్రంగా మార్చిన ఘనుడు రైతులు మూస పద్దతి మరచి ప్రయోగాత్మక వ్యవసాయం వైపు మళ్లించిడానికి అన్నదాత కు నిర్మాతగా రైతులను విప్లవాత్మక వ్యవసాయం వైపు మళ్లించిన వ్యక్తి రామోజీ అని కొనియాడారు. బ్రతికి ఉండగనే స్మారకం నిర్మించుకున్నవ్యక్తి రామోజీరావు అన్ని అన్నారు.

## కుటుంబ కలహాలతో

# వ్యక్తి ఆత్మహత్య

**చన్గోముల్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి**



ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నమహేష్

పూడూరు మేజర్ న్యూస్ (జూన్ 08)ః కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన వికారాబాద్ జిల్లా పరిధిలోని పూడూరు మండల కేంద్రంలో చోటుచేసుకుంది స్థానికులు మరియు ఎస్ఐ మధుసూదన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..పూడూరు గ్రామానికి చెందిన ఫిరంగి మహేష్ (24) వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. కుటుంబ కలహాలతో తరచు గొడవలు పడేవారని అన్నారు. మృతుడు తండ్రి కాశయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు .

## ఏయూలో అంతర్జాతీయ

# ఎఫ్‌డిపీ కార్యక్రమం



ఘట్కేసర్, మేజర్ న్యూస్(జూన్, 08):ఘట్కేసర్ మండలం వెంకటాపూర్ లోనిఅనురాగ్ యూనివర్సి టీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ డిపార్ట్ మెంట్ మరియు అనురాగ్ సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ ఇన్నోవేషన్స్ సంయు క్తంగా పైథాన్ ప్రోగ్రామింగ్ పై ఒకవారం అంతర్జాతీయ ఎఫ్ డి పీకార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పుస్తక రచయిత డాక్టర్ రీమా తరేజా హాజరయ్యారు. కన్వీన ర్గా డీన్ డాక్టర్ జి. విష్ణుమూర్తి వ్యవహరించారు. కో-కన్వీనర్గా డాక్టర్ ఎస్. మధు, కో-ఆర్డినేటర్ డాక్టర్ శివప్రసాద్, వ్యవహరించారు. పాఠకులకు పైథాన్ ప్రోగ్రామింగ్లో సర్వాధునిక పరిజ్ఞానం అందించడం, ప్రాక్టికల్ అప్లికేషన్స్ మరియు నూతన సాంకేతికలపై దృష్టి సారించడం ఈకార్యక్రమ లక్ష్యంఅని తెలిపారు. ఈఎఫ్‌డిపిలో వ్యాసాలు, లెక్చర్లు మరియు ప్రాక్టికల్ సెషన్లు నిర్వహించడం జరిగింది.

## మేడ్చల్ నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం ఇంచార్జీగా మహమ్మద్ అనీస్ పాషా



ఘట్కేసర్, మేజర్ న్యూస్(జూన్, 08):
మేడ్చల్ నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం ఇంచార్జ్‌గా మహమ్మద్ అనీస్ పాషా నియమితులయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య జారీచేసి అందజేశారు. ఈ కార్యక్రమంలోజాతీయ బిసి సంక్షేమ సంఘ కార్యదర్శి గుజ్జ రమేష్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షులు చెరుకుల రాజేందర్, ఘట్కేసర్ మైనారిటీ నాయకులు మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం ఉన్నారు.

# గ్రూప్-1 పరీక్షల కోసం సెంటర్‌లు ఏర్పాటు

**• 1488 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారు**

**• కట్టుదిట్టమైన ఏర్పాట్లు**

**• తాండూరు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి వెల్లడి**






తాండూరు మేజర్ న్యూస్ (జూన్ 08)ః నేడు ఆదివారం జరగనున్న గ్రూప్-1 పరీక్షల కోసం తాండూరులో నాలుగు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలలో 1488 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారు.పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల,సింధు డిగ్రీ కాలేజ్, సింధు బాలికల జూనియర్ కళాశాల,సిద్ధార్థ జూనియర్ కళాశాల లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు.ఇందుకుగాను గ్రూప్-1 ప్రిలిమినరి పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తాండూరు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు టౌన్, రూరల్ సిఐ ల తోపాటు పలువురి అధికారుల పర్యవేక్షణలో బందోబస్తు ఉంటుందని ఆయన అన్నారు. వివిధ కేంద్రాల దగ్గర ఎస్.ఐ లతో పాటు పోలీసు సిబ్బంది ఉంటారని,ఆయా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని డీఎస్పీ పేర్కొన్నారు. ఎవరు కూడా పరీక్ష కేంద్రాల వైపు గుంపుగుంపులుగా తిరగవద్దని,ఎవరైనా తిరిగితే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆయా ప్రాంతాలలో జిరాక్స్, ఆన్లైన్ కేంద్రాలు మూసి ఉంచాలని డీఎస్పీ పేర్కొన్నారు.

## గ్రూప్ -1 పరీక్షలకు పాటిష్టమైన బందోబస్త్

**• జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి**



వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 08)ః జిల్లాలో గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణం లో జరిగే విధంగా కట్టుదిట్టమైన బందోబస్త్ ను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లాలోని వికారాబాద్, తాండూర్, పరిగి, యాలల్ లలో మొత్తం 13 గ్రూప్ -1 పరీక్ష కేంద్రాలు ఉన్నాయన్నా రు. మొత్తం 5468 మంది అభ్యర్థులు ఉన్నారని, పరీక్ష కేంద్రాల దగ్గర ఎలాంటి ఆటంకాలు కల్గకుండా కట్టుదిట్టంగా బందోబస్త్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాల దగ్గర 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. కావున ఎవ్వరు కూడా గుంపులు గుంపులుగా గుమికుడి ఉండవద్దన్నారు. ఈ విషయం పైన పోలీస్ అధికారులకు సహకరించాలని, అభ్యర్థులకు ట్రాఫిక్ లేదా ఇతర ఏదైనా ఇబ్బంది ఉంటే డైల్ 100 కి కాల్ చేసి పోలీస్ అధికారుల సహాయం తీసుకోవాలని సూచించారు.

# పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

**• 6 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**• 8100 రూపాయల నగదు,4 సెల్ ఫోన్లు స్వాధీనం**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 08):పేకాట ఆడుతున్న 6 మంది వ్యక్తులను పహాడీ షరీఫ్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు.పహాడీ షరీఫ్ ఎస్ ఐ కే మధుసూదన్ తెలిపిన వివరాల ప్రకారం.బాలాపూర్ మండలం రంగనాయకుల స్వామి దేవాలయం సమీపం హార్డ్వేర్ పార్కులో బహిరంగ ప్రదేశంలో కొందరు వ్యక్తులు బెట్టింగ్ డబ్బులతో పేకాట ఆడుతున్నట్లు విశ్వనీయ సమాచారం అందింది. సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బెట్టింగ్ ద్వారా పేకాట ఆడుతున్న 9మంది వ్యక్తులను గుర్తించారు.పోలీస్ రాకను గమనించిన వ్యక్తులు పారిపోయేందుకు ప్రయత్నించగా వెంటనే పోలీసులు వారిని పట్టుకొని విచారించారు.1) బాలాపూర్ మండలం మామిడిపల్లి, రంగనాయకుల గ్రామానికి చెందిన దాసరి శ్రీశైలం వయస్సు 35 సంవత్సరాలు, 2) మామిడిపల్లి, రంగనాయకుల గ్రామానికి చెందిన పల్లపు సురేష్ వయస్సు 32 సంవత్సరాలు, 3) మామిడిపల్లి రంగనాయకుల కాలనీ వర్పు అజయ్ కుమార్ వయస్సు 21 సంవత్సరాలు, 4)కేతావత్ రాజు వయస్సు 39 సంవత్సరాలు మామిడిపల్లి రంగనాయకుల కాలనీ,5) ముదావత్ నరేష్ వయస్సు 27 సంవత్సరాలు మామిడిపల్లి రంగనాయకుల కాలనీ,6) పత్లవత్ రమేష్ వయస్సు 29 సంవత్సరాలు మామిడిపల్లి రంగనాయకుల కాలనీగా గుర్తించారు. వారి వద్ద నుంచి రెండు సెట్ల ప్లే కార్డులు, 81,00 నగదును, నాలుగు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. అందులో పల్లపు శ్రీశైలం అనే వ్యక్తి సంఘటన స్థలం నుండి పారిపోయాడు. అనంతరం నిందితులు నికర నగదు తో పాటు పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## వేతనాలు రావట్లేదంటూ

# పంచాయతీ కార్మికుల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న పంచాయితీ కార్మికులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 08)ః ప్రజలు అనారోగ్యానికి గురి కాకుండా నిత్యం పారిశుద్ధ్య సేవలు అందిస్తున్న గత 10 నెలల నుండి వేతనాలు రావటే ్లదంటూ శుక్రవారం కుల్కచర్ల మండల పరిధిలోని తిర్మ లాపూర్ గ్రామంలో గ్రామ పంచాయితీ కార్మికులు గ్రామ పంచాయతీ ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రజలు అనారోగ్యానికి గురి కాకుండా నిత్యం పారిశుద్ధ్య సేవలు అందిస్తున్న సకాలంలో వేతనాలు అందక అవస్థలు పడాల్సి వస్తుంది. తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణతో ప్రజాహిత కార్యక్రమాల్లో రోజూ నిమగ్నమవుతూ. ప్రజా సంరక్షణకు కృషి చేస్తున్న మాకు జీతాలు అందక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాం. కాబట్టి సంబంధిత అధికారులు చొరవ తీసుకొని సమస్య పరిష్కరించాలంటూ వారు కోరారు. పంచాయతీ కార్మికులకు గ్రామస్తులు మద్దతు తెలిపారు.

# జల్ పల్లి చేపలకు భలే గిరాకీ: జోరుగా విక్రయాలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 08): మృగశిర కార్తె సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీ పరిధి జల్ పల్లి పెద్ద చెరువు సమీపంలో చేపల విక్రయాలు జోరందుకున్నాయి.జల్ పల్లి చెరువులో కిలో చేప ధర 100 నుంచి 150 రూపాయల వరకు విక్రయిస్తున్నారు.మృగశిర కార్తె పురస్కరించుకొని మామూలు రోజుల కంటే రెండింతల ధర పెంచిన కొనడానికి ఏమాత్రం వెనకాడరు.వారాల తరబడి చేపలను నిలువ ఉంచి విక్రయిస్తున్న ఎగబడి కొనుగోలు చేసేందుకు ముందుకొస్తారు.అయితే నగరంలో ఎంత ప్రాముఖ్యమైన ఫిష్ మార్కెట్లలో కొనుగోలు చేసిన జల్ పల్లి చెరువుల చేపల రుచి వేరు అంటున్నారు చేపల పులుసు ప్రియులు. జల్ పల్లి చెరువులో చేపల పెంపకాన్ని కందికల్ గేట్ గంగపుత్ర సంఘం, జల్ పల్లి శ్రీరామ ఫిష్ సొసైటీ సంఘం నిర్వహిస్తుంటాయి. ఈ చెరువులో చేపలు పెంచేందుకు ఆంధ్రప్రదేశ్ కూచిపూడి నుంచి కొర్రమీను,గ్యాస్ కిట్,కట్లా, రవ్వతో పాటు వివిధ రకాల చేప పిల్లలను తీసుకొచ్చి ఈ చెరువులో పెంచుతుంటారు. చెరువు నిర్వహణతో పాటు చేపల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంటారు. మృగశిర కార్తెని పురస్కరించుకొని 8 శనివారం,ఆదివారం నగర నలుమూలల నుంచి చేపలు కొనేందుకు జల్ పల్లి చెరువుకు తరలి వస్తుంటారని వారికి కావలసిన చేపలు సరఫరా చేస్తామని పెంపకం దారులు చెబుతున్నారు.జల్ పల్లి చెరువు చేపలను కొనుగోలుకు పరిసర గ్రామాల ప్రజలతోపాటు పాతబస్తీ ప్రజలు వచ్చి కొనుగోలు చేస్తారన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు చేపల కొనుగోలు చేసేందుకు బారులు తీరారు. ఈ చెరువులో చేపలు పెంపకంతో దాదాపుగా 130 కుటుంబాలు ఉపాధి పొందుతున్నారన్నారు గంగపుత్రులు.

## ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించండి

**• తిరుమలాపూర్ గ్రామంలో బడిబాట కార్యక్రమం**

**• ఎంఈఓ హరిశ్చందర్**



పూడూరు మేజర్ న్యూస్ (జూన్ 08)ః
బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని ఎంఈఓ హరిశ్చందర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎంపీపీ ఎస్ తిరుమలాపూర్ తండాలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అన్నారు. విద్యార్థులకు కావలసిన మౌలిక వనరులు ఉన్నాయని తెలిపారు. బడిబాట కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం రత్న, సిఆర్పి గాలయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేందర్ గౌడ్, శిక్షణ ఫౌండేషన్ మేంబర్ రాకేష్, వినోద్, మాజీ సర్పంచ్ పెంటయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య

## గ్రామాల్లో కొనసాగుతున్న

## బడి బాట



మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 08) :
ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని ఉపాధ్యాయులు బాలు నాయక్, బాలరాజు అన్నారు. బడి బాటలో భాగంగా శనివారం మండలంలోని నోముల గ్రామంలో ఇంటింటికి వెళ్లి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దస్తులను అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తుల్జారాం, కేశవులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జడ్చర్లలో రామోజీరావుకు ఘన నివాళి



**జడ్చర్ల, మేజర్ న్యూస్ :** ఈనాడు అధినేత రామోజీరావుకు జడ్చర్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జర్నలిస్టులు శనివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ ఈనాడు పత్రిక, రామోజీ ఫిల్మ్ సిటీ ద్వారా ప్రపంచానికి తెలుగు వారి ఘనతను చాటాడని గుర్తు చేశారు. యావత్ ప్రపంచానికి తెలుగు శక్తిని చాటిచెప్పిన రామోజీరావు ఘనత చిరస్థాయిగా నిలిచి పోతుందని అన్నారు . ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తూ%ౌ% కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో జర్నలిస్టులు జడ్చర్ల ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుడు బాద్మి రవిశంకర్, డి బి కన్వీనర్ కృష్ణ, మోయిజ్, తెలుగు శేఖర్, నరేందర్ గౌడ్, శేఖర్ యాదవ్, డేవిడ్, వేణు, తాంబూలం శ్రీనివాస్, జమీర్, నరసింహారెడ్డి, సతీష్ రెడ్డి, ముస్తఫా, అబ్దుల్లా, రాఘవేందర్, గోనెల నరేందర్ పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకం, జీరో బిల్లు అమలు



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్:** అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తును అందిస్తామని ఇచ్చిన హామీ మేరకు జీరో బిల్లు అమల్లోకి వచ్చింది.గత మార్చిలోనే గృహజ్యోతి పథకం అమల్లోకి రావాల్సి ఉండగా స్థానిక సంస్థల ఎమ్మెల్సీఆ తర్వాత లోక్ సభ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ఈ పథకం నిలిచిపోయింది.దీంతో దీంతో లబ్ధిదారులు మూడు నెలల పాటు విద్యుత్ బిల్లులు చెల్లిస్తూ వస్తున్నారు.లోక్ సభ ఎన్నికల కోడ్ ఈనెల 4వ తేదీతో ముగియడంతో సంబంధిత విద్యుత్ అధికారులు గృహజ్యోతి పథకం కింద జీరోబిల్లు జారీ చేశారు.మండలంలోని ఆయా గ్రామాల్లో విద్యుత్ శాఖ అధికారులు జీరో బిల్లులను లబ్ధిదారులకు అందజేస్తున్నారు.మండలంలో 5747 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోగా దీనిలో 4373 మంది లబ్ధిదారులు అర్హత సాధించారని మండల విద్యుత్ అధికారి సురేష్ తెలిపారు అర్హత ఉండి దరఖాస్తు చేసుకోలేని వారు మరలదరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని విద్యుత్ శాఖ అధికారులు తెలుపుతున్నారు. మండల కేంద్రం లో విద్యుత్ సిబ్బంది జీరో బిల్లు అందజేయడంతో లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# గొలుసుకట్టు కాలువల దుస్థితి ఇలా...

**- సాగునీరు ముందుకు సాగేదెలా..? - కాలువల వైపు చూడని ఇరిగేషన్ అధికారులు**





**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** వర్షాకాలం ప్రారంభమై తొలకరి వర్షాలు కురుస్తుండడంతో వ్యవసాయ పనులను రైతులు శ్రీకారం చుడుతున్నారు.కానీ చెరువుల నింపే గొలుసుకట్టు కాలువలు అద్వానంగా మారడంతో చెరువులకు సాగునీరు చేరడం ప్రశ్నార్థకంగా మారింది.ప్రతిఏటా గొలుసుకట్టు కాలువలలో ముండ్ల పొదలు, పిచ్చి మొక్కలు తొలగింపు, కాలువ కరకట్ట మరమ్మతులు చేపట్టకపోవడంతో చెరువులకు సాగునీరు రావడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలువలు అధ్వానంగా మారిన నీటిపారుదల శాఖ అధికారులు నిమ్మకు నేరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని రైతులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.మండలంలో రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి కాలువలు వరద నీటితో నిండుకున్నాయి కానీ గొలుసు కట్టు కాలువలు ముళ్ళ పొదలు, పిచ్చి మొక్కలతో నిండు ఉండడంతో వరద నీరు కాలువ కరకట్ట కోతకు గురై వరద నీరు అంతా ఊక చెట్టు వాగు పాలు అయింది .వడ్డేమాన్ సమీపంలోని కద్తాల్ నుంచి కాలువలు అద్వానంగా మారాయి.గత సంవత్సరం కూడా సాగనీరు కాలువల ద్వారా వెళ్లకుండా వృధాగా వ్యవసాయ పొలాల నుంచి ఊక చెట్టు వాగులోకి చేరుకుంది.ముండ్ల పొదల పిచ్చి మొక్కలను తొలగించేందుకు ఇరిగేషన్ శాఖ అధికారులు ఎందుకు చొరవ చూపడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఉపాధి కూలీల ద్వారా కాలువలోని ముళ్ళ పొదలు, పిచ్చి మొక్కలను తొలగింపు చేపడితే బాగుండేదని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.కాలువలలో వరద నీటిమట్టం ఎక్కువ కావడంతో కాల్వ కట్టలు తెగిపోయి వృధాగా వ్యవసాయ పొలాల్లోకి చేరుకుంటుందని తద్వారా చెరువులకు సాగునీరు రాక చెరువు కింద ఆయకట్టు సాగు ప్రశ్నార్థకంగా మారుతుందని రైతులు వాపోతున్నారు.ఇప్పటికైనా నీటిపారుదల శాఖ అధికారులు మండలంలోని గొలుసుకట్టు కాలువలపై దృష్టి సారించి మరమ్మత్తులతోపాటు కాలువలలోని ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలను తొలగింపు చేపట్టాలని రైతన్నలు కోరుతున్నారు. నిండుకుండలా చెక్ డ్యాం : వేసవి తాపానికి చెక్ డ్యాం లోని నీరు ఆవిరైపోయి భూగర్భ జలాలు అడుగంటిపోయాయి.ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభంతో కురుస్తున్న తొలకరి వర్షాలకు మన్నెవాగులోకి వరద నీరు చేరుకోవడంతో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద ఉన్న చెక్ డ్యామ్ లోకి వరద నీరు చేరుకొని మంతటి పారుతుంది.చెక్ డ్యామ్ నిండుకుండలా మారడంతో చుట్టుపక్కల బోరు బావులలో అడుగంటిన భూగర్భ జలాలు ఒకసారి గా భూగర్భ జలాలు పెరిగాయి.దీంతో రైతన్నలు వరి సాగుకు సిద్ధమవుతున్నారు.

## జులై 7 న నిర్వహించే30 వ ఆవిర్భావ దినోత్సవం జయప్రదం చేయండి



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బాబు జాగ్జీవన్ రామ్ భవనంలో శనివారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గూట విజయ్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.జులై 7 వ తేదీన %వీ౯ూ% 30 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ లో మాదిగల కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కవాతు విజయవంతం కోసం మండల, గ్రామ స్థాయిలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిఅనుబంధ సంఘాల కమిటీలు పూర్తి చేయాలని సూచించారు. ప్రతి గ్రామం నుంచి జులై 7 తేదీన వరంగల్ భారీగా తరలిరావాలని కోరారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ద్వారా అన్ని కులాలకు విద్యా, ఉద్యోగ, సంక్షేమ,రాజకీయ రంగాలలో తగిన అవకాశాలు లభించి సామాజిక న్యాయం అమలు జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి యాదగిరి, జిల్లా కన్వీనర్ సౌట కాశీ%శీ%, జిల్లా నాయకులు సులిగిరి శ్రీనివాస్,కొయ్యల వెంకటేష్, బర్పటి రాజు పాల్గొన్నారు.

## 20న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం





**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** పాత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య సిబ్బంది, కే మధుసూదన్ రెడ్డి, కే మల్లికార్జున, ఎం రామకృష్ణుడు, టి వరలక్ష్మి, బి శివన్న, కృష్ణ, మొదలగువారు గద్వాల అర్బన్ హెల్త్ సెంటర్స్ వైద్య సిబ్బందికి జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం గురించి అవగాహన కల్పించారు. ఈ నెల 20న జిల్లా వ్యాప్తంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం ప్రతి అంగన్వాడి స్కూలు, మరియు ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలలు మరియు ప్రభుత్వ ,ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో నిర్వహిస్తున్నాము తెలిపారు. 1 - 2 సంవత్సరాలలోపు పిల్లలకు 1/2 ఆల్బెండజోల్ టాబ్లెట్ పొడిచేసి నీటిలో కలిపి తాపాలని, 2 - 19 సంవత్సరంలోపు పిల్లలకు ఒక టాబ్లెట్ ఆల్బెండజోల్ మాత్రను చప్పరించి నమిలి మింగమని విద్యార్థులకు సూచించాలని వైద్య సిబ్బందికి తెలిపారు. ఆల్బెండజోళ్ టాబ్లెట్స్ ను మధ్యాహ్న భోజనం తిన్న తర్వాత వేసుకోవాలని , విద్యార్థులకు సూచించాలని తెలిపారు. ఈ నెల 20న ఏదైనా అనివార్య కారణాలవల్ల ఆల్బెండజోల్ మాత్ర వేసుకునకపోతే, మిగిలిన విద్యార్థులకు 27న మోప్ అప్ రౌండ్ లో వేస్తారని తెలిపారు. సాధారణంగా పిల్లల్లో నులిపురుగుల సంక్రమణ అనేది చేతులు శుభ్రంగా కడుక్కోకుండా ఆహారం తీసుకోవడం, ఆరుబయట వట్టికాళ్లతో ఆడుకొనుట, బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయడం, అపరిశుభ్ర పరిసరాల వల్ల, నీరు మరియు ఆహారం కలుషితం కావడం వల్ల పిల్లల్లో నులిపురుగుల సంక్రమణ జరుగుతుందన్నారు. ఈ నులిపురుగుల సంక్రమణ వల్ల పిల్లల్లో రక్తహీనత, పోషకారలోపము, ఆకలి లేకపోవడం, బలహీనత, కడుపునొప్పి, వికారము, వీరేచనాలు, బరువు తగ్గడం ,ఆందోళన మొదలగు లక్షణాలు కనిపించవచ్చు. ఈ నులిపురుగుల సంక్రమణ అనేది విద్యార్థులలో కలగకుండా ఉండాలంటే ముఖ్యంగా, విద్యార్థులు వారంనకు ఒకసారి గోర్లు కత్తిరించుకోవడం, ఆరుబయట ఆడుకునేటప్పుడు మరియు స్కూలుకు వెళ్లేటప్పుడు బూట్లు, లేదా చెప్పులు ధరించడం, బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయకుండా ఉండటం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, వల్ల ఈ నులిపురుగుల సంక్రమణ నుంచి దూరంగా ఉండవచ్చని విద్యార్థులకు వైద్య సిబ్బంది అవగాహన కలిగించాలని తెలిపారు. అదేవిధంగా గద్వాల అర్బన్ హెల్త్ సెంటర్స్ పరిధిలో అనుమానిత కుష్టు వ్యాధి వ్యక్తులు ఏమైనా ఉన్నట్లయితే దగ్గర్లోని ప్రభుత్వాసుపత్రికి రెఫర్ చేయాలని డిపిఎంఓ , కె. మల్లికార్జున గద్వాల అర్బన్ ఆరోగ్యశాఖ వైద్య సిబ్బందికి సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ ఆరోగ్య శాఖ వైద్య సిబ్బంది, సూపర్వైజర్లు ఆరోగ్య కార్యకర్తలు కమ్యూనిటీ ఆఫీసర్లు ఆశాలు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక

సూర్య
www.suryaa.com

లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పేదర, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9059897456,
9440126456